
# మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# శ్రీశైలం 3గేట్లు ఎత్తివేత

- 882 అడుగులకు చేరుకున్న డ్యాం
- కొనసాగుతున్న విద్యుదుత్పత్తి



శ్రీశైలం నుంచి మూడు గేట్ల ద్వారా విడుదలవుతున్న వరద

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 9, ప్రభాతవార్త :** శ్రీశైలం ప్రాజెక్టు 4 గేట్లు తెరుచుకున్నాయి. కర్ణాటక నుంచి కృష్ణా నదికి భారీగా వరద జలాలు రావడంతో జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు గత నెల రోజుల నుంచి దాదాపుగా ప్రతిరోజు నీళ్లు వచ్చి చేరుతున్నాయి. దీంతో ప్రాజెక్టు నీటిమట్టలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులగాను ప్రస్తుతం 882 అడుగులకు చేరుకున్నది. ఇక నీటి నిల్వలు 215 టీఎంసీలకుగాను 201.1205 టీఎంసీలకు చేరుకున్నాయి. ప్రాజెక్టు మూడు గేట్లను 10అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. కాగా భారీ ఇన్ ఫ్లోతో ఏపీలోని పోతిరెడ్డిపాడుతో పాటుగా తెలంగాణలోని మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి నీళ్లు విడుదల చేస్తున్నారు. అలాగే కుడి గట్టు జలవిద్యుత్ కేంద్రానికి 31,978, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రానికి 35,315 క్యూసెక్కులు ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలకు విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టుకు జూరాల నుంచి 28,658 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 57,515 క్యూసెక్కుల నీళ్లు వచ్చి డ్యాంలోకి చేరుతున్నాయి. విద్యుత్ ఉత్పత్తితో పాటుగా కల్వకుర్తి ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు రిజర్వాయర్లకు మరియు నాగార్జునసాగర్‌కు నీళ్లు తరలివెళ్తున్నాయి.

# దరఖాస్తులను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలి

**భూత్పూర్‌లో రెవెన్యూ సిబ్బందిని ఆదేశించిన కలెక్టర్ విజయేంద్రబోయి**



అధికారులకు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి

**భూత్పూర్, జూలై 9, ప్రభాతవార్త :** రెవెన్యూ సదస్సులలో భాగంగా భూభారతిలో వచ్చే ధరఖాస్తులను సకాలంలో పూర్తి చేయాలని, వచ్చే నెల 15వ తేదిలోగా ఆన్‌లైన్ చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి తహశిల్దార్ కిషన్‌నాయక్, ఇతర రెవెన్యూ సిబ్బంధిని ఆదేశించారు. బుధవారం తహశిల్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. భూభారతి దరఖాస్తులను వెనువెంటనే ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయాలని – మిగతా4లో..

# సాంకేతికతో నేరాల నియంత్రణకు అడ్డుకట్ట

**నేర పరిశోధనలో సీసీకెమెరా కీలక పాత్ర**

**జిల్లా ఎస్పీ గైక్వాడ్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే

**బిజినేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:** సాంకేతికత ద్వారా నేరాల నియంత్రణకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. బిజినపల్లి పోలీస్ స్టేషన్లో బుధవారం జిల్లాఎస్పీ గైక్వాడ్ వైభవ్‌రఘునాథ్‌తో కలిసి ఎమ్మెల్యే సీసీకెమెరాలు ప్రారంభించారు. ఎన్ఆర్ఐ తిప్పిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో రూ.6 లక్షల 50వేలతో బిజినేపల్లి – మిగతా4లో..

# జిల్లా దిశ సమావేశంలో పాల్గొన్న ఎంపీ మల్లు రవి



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్లు, ఎంపీ, కాంగ్రెస్ నాయకులు

**గద్వాల టౌన్, జూలై 9, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐడిఓసి మీటింగ్‌హాల్లో జిల్లాఅభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమీటీ ఏర్పాటు చేసిన దిశ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు దిశ కమిటీ చైర్మన్ మల్లు రవి ముఖ్యదితులుగగా హాజరు అయ్యారు. అదేవిధంగా ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ సంతోష్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ నారాయణ, జెడ్పీ సి ఈ ఓ నర్సింగ రావు, దిశ కమీటీ మెంబర్ జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, గంజిపేట శంకర్ పాల్గొన్నారు.

# మానవాళికి మొక్కలే ప్రాణ వాయువు

**మానవాళికి ప్రాణ వాయువునిచ్చేది మొక్కలు**

**వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న**

**జిల్లా ఇంఛార్జి కలెక్టర్ విజయేంద్ర బోయి**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**వనపర్తి ప్రతినిధి, జూలై 9 ప్రభాతవార్త :** మానవాళికి ప్రాణ వాయువునిచ్చి మనుగడనిచ్చే చెట్లను ప్రతి మానవుడు విరివిగా పెంచాలని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ఇకో పార్కులో చెట్లు నాటే కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డిఎఫ్ఓ సత్యనారాయణతో కలిసి శాసన సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏది ఉన్నా లేకున్నా సమస్త మానవాళి జీవనానికి ప్రాణ వాయువు అవసరం ఉంటుందని అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను విరివిగా నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. పర్యావరణం సమతుల్యంగా ఉండటానికి 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని, కానీ వనపర్తి జిల్లాలో 1819 శాతం మాత్రమే ఉందని దీనిని 33 శాతానికి పెంచడానికి జిల్లాలోని ప్రజలందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. జిల్లాలోని ప్రతి విద్యార్థి, యువత తమ ఇళ్లలో, పొలాల్లో ఎక్కడ స్థలం ఉంటే అక్కడ చెట్లు నాటాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఇళ్ల వాకిలిలో మొత్తం బండలు, కాంక్రీట్ వేసుకోకుండా కొంత స్థలం మొక్కలు నాటేందుకు ఉంచుకోవాలని సూచించారు. ఇళ్లలో పెళ్లి అయిన, పుట్టిన రోజు జరుపుకున్న మరే ఇతర శుభ కార్యక్రమాలు జరుపున్న ఆరోజుకు గుర్తుగా మొక్కలు నాటడం మరచిపోవద్దని తెలియజేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ (వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్) విజయేంద్ర బోయి మాట్లాడుతూ రాష్ట్రంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను పాటించేందుకు వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని జిల్లా ప్రజలను సూచించారు. వృక్షో రక్షిత రక్షితః అనే నానుడి ప్రకారం చెట్లను మనం కాపాడితే మనలను చెట్లు కాపాడతాయని కలెక్టర్ అన్నారు. వనపర్తిజిల్లాలో ఈ సంవత్సరం 21లక్షల మొక్కలునాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ఆయా ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు అందరూ ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలని తెలియజేశారు. ప్రతి ఇంటి ముందు, పొలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాల, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తల ఒక మొక్కను నాటారు.

# కోస్గి పట్టణ సమగ్రాభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

**పట్టణ అభివృద్ధికి రూ.305 కోట్లు మంజూరు**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

**నారాయణపేట ప్రతినిధి, జూలై 9 ప్రభాతవార్త:** జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి పనుల కార్యాచరణపై కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోస్గి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో సమీక్ష జరిపారు. కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.305 కోట్లు మంజూరు కాగా ఆ నిధులతో పట్టణంలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు, జంక్షన్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఆయా పనులపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ముఖ్యంగా కోస్గి పట్టణంలో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ( మురుగునీటి వ్యవస్థ) పనుల పై కలెక్టర్ పబ్లిక్ హెల్త్, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎంపీడీవో లతో సుదీర్ఘంగా చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు జోన్లుగా విభజించి చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్ భాస్కర్ గూగుల్ మ్యాప్‌తో కోస్గి పట్టణ స్వరూపం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించే మూడు జోన్ల గురించి చిత్ర పటం ద్వారా కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. అయితే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా వచ్చే మురుగు నీటి నిల్వ కోసం పట్టణ శివారులోని ఏదైనా మూడెకరాల ప్రభుత్వ భూమి కావాలని పబ్లిక్ హెల్త్ ఈ ఈ కలెక్టర్‌ను కోరగా, వెంటనే ప్రభుత్వ భూమిని చూపించాలని కలెక్టర్ కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్‌ను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ప్రస్తుత పట్టణ జనాభా కంటే రెండింతల – మిగతా2లో..

## జూరాలకు లక్షా22వేల

# క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

**- 14గేట్ల ద్వారా దిగువకు..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 9, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద స్థిరంగా కొనసాగుతున్నది. దీంతో 14గేట్ల ద్వారా దిగువన శ్రీశైలం జలాశయానికి నీటి విడుదల కొనసాగుతున్నది. బుధవారం జూరాలకు 1,22,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల కెపాసిటీ 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.226 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 28,658 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 94,878 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. అదేవిధంగా బీమా లిఫ్టు -1కు 1,300 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడవ కాలువకు 770, క్యూసెక్కులు, కుడి కాలువకు 400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,26,365 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.



14గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్న దృశ్యం

# కల్వకుర్తి నియోజకవర్గానికి మహార్ధశ

- సీఎం సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి
- ఈ నెల 11న 189 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య, రోడ్డు భవనాలు, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రులచే శంకుస్థాపనలు
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జూలై 9 ప్రభాతవార్త :** గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిలో వెనుకంజలో ఉన్న కల్వకుర్తి నియోజకవర్గానికి సీఎం రేవంత్‌రెడ్డి హయంలో మహార్ధశ పట్టిందని, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతు ఈనెల 11న కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రికి, డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు వైద్య ఆరోగ్యశాఖ, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహా, రోడ్డు భవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులచే శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని ప్రభుత్వం భూమి సర్వేనెంబర్ 99లోని 4 ఎకరాల భూమిలో 100పడకల ఆసుపత్రికి భూమి పూజ, కల్వకుర్తి నుండి మాడుగుల మీదుగా నాగార్జునసాగర్ రహదారి వరకు 2 వరుసల రోడ్డుకు 70 కోట్లు, వెల్దండ నుంచి శిర్సనగండ్ల వరకు 20 కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డుకు రూ.45కోట్లతో, కొట్ర చౌరస్తా నుంచి కల్వకుర్తి హైదరాబాద్ చౌరస్తా వరకు 4.5 కిలోమీటర్ల రూ.45 కోట్లతో 4 వరసల రోడ్డు డివైడర్ సెంట్రల్ లైటింగ్, కొట్ర చౌరస్తా నుంచి తిమ్మనపల్లి తలకొండపల్లి చౌరస్తా మీదుగా మక్తమాధారం వరకు రూ.35 కోట్లతో రెండు వరుసల రోడ్డు నిర్మాణానికి మంత్రలచే శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలను మంత్రులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఉదయం 9.30 గంటలకు నియోజకవర్గంలోని మాడుగుల మండల పరిధిలోని పలు గ్రామాల చెందిన 221 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ, మాడ్గుల మండల కేంద్రంలో 30 పడకల నూతన ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన భూమి పూజ, మహిళా సంఘాలకు రూ.6 కోట్ల రుణాల మంజూరు చెక్కలను మంత్రులు చేతులమీదుగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం కేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా కాల్వలకు మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ జిల్లా ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణలతో కలిసి 2 పంపులను ఆన్ చేస్తారని, వారం రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో కాల్వల ద్వారా సాగు నీరు అందనున్నట్లు తెలిపారు. కాల్వల వెంట మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం మొత్తం కేఎల్ఐ, పాల మూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నా పదవీకాలం ముగిసే లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పూర్తి స్థాయిలో పూర్తి చేసి పంటలకు సాగు నీరు అందించి సస్యశ్యామలం చేసి తీరుతానని అన్నారు. హైదరాబాద్‌లోని – మిగతా4లో..

# నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి పరిశీలించిన కలెక్టర్**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కలెక్టర్ సంతృప్తి**



మండల కాంప్లెక్స్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూలై 9 ప్రభాతవార్త :** జిల్లాలోని కొత్త మండలాలైన గుండుమాల్, కొత్తపల్లి ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను బుధవారం కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఒక్కో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ. 8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా గుండుమల్ పిహెచ్‌సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే మండల కాంప్లెక్స్ నిర్మాణ పనుల ను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయని వేగంగా పనులు చేయించాలని అధికారులను ఆమె ఆదేశించారు. తర్వాత కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని వేయి గజాల స్థలంలో కొనసాగుతున్న కొత్తపల్లి మండలం ఇంటిగ్రే టెడ్ మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు. మండల కాంప్లెక్స్ బేస్ మెంట్ కంటే ఇటీవల వేసిన బీటీ రోడ్డు ఎత్తు కావడంతో కాంప్లెక్స్ భవనం కిందకు అవుతుందని, రోడ్డుకు సమాన ఎత్తులో కాంప్లెక్స్ భవన బేస్మెంట్‌ను పెంచాలని అధికార పార్టీ నాయకులు కలెక్టర్, కడ ప్రత్యేక అధికారిని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ బేస్ మెంట్ ఎత్తు పెంచడం వీలవుతుందా అని పంచాయతీరాజ్ అధికారులు అడిగారు. నిబంధనల ప్రకారం ఎత్తు పెంచడం కుదరదని అధికారులు స్పష్టం చేశారు. సమీపంలోనే చెరువు ఉందని, ఆ చెరువు నీళ్లు కూడా మండల కాంప్లెక్స్ ఆవరణలోకి వచ్చే అవకాశం ఉందని నాయకులు చెప్పడంతో స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ అధికారుల రిపోర్ట్ తీసుకోవాలని, పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలిపి పరిష్కార మార్గం చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కలెక్టర్ సంతృప్తి**

గుండుమల్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. పైలెట్ గ్రామమైన ముదిరెడ్డిపల్లికి మొత్తం 129 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, దాదాపు 40 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. వాటిలో ఆరు ఇండ్ల నిర్మాణాలు స్లాబ్ దశ కూడా పూర్తయ్యాయి. 80 శాతం పనులు పూర్తయిన నాలుగు ఇందిరమ్మ ఇండ్లలోకి వెళ్లిన కలెక్టర్ మిగతా గ్రామాలతో పోలిస్తే ఇక్కడ నిర్మాణాలు త్వరగా పూర్తి అవుతున్నాయని లబ్ధిదారులను ఆమె అభినందించారు. గ్రామంలో ప్రారంభం కానీ మిగతా ఇండ్ల నిర్మాణాలను కూడా త్వరగా మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు.

**జూనియర్ కళాశాల నిర్మాణ పనుల పరిశీలన**

కొత్తపల్లి మండలం భూనేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న కొత్తపల్లి మండల ప్రభుత్వ జూనియర్ –మిగతా2లో..




# కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా సార్వత్రిక సమ్మె

**పెబ్బేరు, జూలై 9 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో సుభాష్ చౌరస్తా నుంచి మార్కెట్ యార్డ్ వరకు ప్రదర్శనగా వెళ్లి అక్కడ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ట్రేడ్ యూనియన్స్ పిలుపు నిచ్చాయి. ఈ సమ్మెను పెబ్బేరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రోజుకు 12 గంటల పని దినాన్ని అమలు చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ధరలను అదుపు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పే విధంగా నేషనల్ మానిటర్ పైపులైజేషన్ ఎన్ఎంపి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. యువతకు ఉపాధి చూపడంలో మోడీ ప్రభుత్వం విఫలం అవడంతో పాటు ఉన్న ఉద్యోగాలకు కూడా మోడీ ప్రభుత్వం ఊడగొడుతుందని ఎద్దేవా చేశారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేసి సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించి రోజుకి 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం రైతాంగ హక్కుల కోసం ఉపాధి హామీ కూలీల డిమాండ్ల సాధన కోసం యువతకు ఉపాధి ఉద్యోగాల సాధనకై సాగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈటియుసి జిల్లా నాయకులు శీను, ఆవాజ్, జిల్లాకార్యదర్శి ఎండి పెద్దఖాజా, సిఐటియు నాయకులు ఊసన్న, అనీఫ్, అంగన్‌వాడి యూనియన్ జిల్లా కోశాధికారి రాధా, నాయకులు రాజేశ్వరి, రాములు, మన్నెం, చెన్నమ్మ, ఈశ్వరమ్మ, నరసమ్మ, నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాలు

### కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి

**అమరచింత జూలై 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తు అమలు చేస్తున్న లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని సిఐటియు, ఏఐటీయూసీ, టి యు సి ఐ, ఐ ఎన్ టి యు సి, బి ఆర్ టి యు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త కార్మిక సంఘం నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అమరచింత మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండులో నిరసన తెలిపారు. కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి 12 గంటల పని దినిని అమలు చేయడానికి కేంద్రం కుట్ర పండుతుందని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. దేశవ్యాప్తంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయకుంటే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ రమేష్, భాస్కర్, సి రాజు, ప్రభుదాస్, అబ్రహం, జిఎస్ గోపి, అజయ్, కే రాజన్న, బుచ్చన్న, నాగేంద్రమ్మ, కుతుబ్, రాఘవ, రాఘవేంద్ర, శ్యాంసుందర్, బుచ్చన్న, మహంకాళి ప్రభాకర్, వెంకటేష్, వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అమరచింతలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

## వీధి వ్యాపారులకు రుణసదుపాయం కల్పిస్తాం

### జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి

### మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలతతో కలిసి ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

**జడ్చర్ల, జూలై 9 ప్రభాతవార్త:** వీధి వ్యాపారులకు, ప్రోత్సాహంగా ఉండేందుకు మనమందరము మార్కెటింగ్ చేయాలి, ప్రభుత్వం తరఫున వారికి లోను సదుపాయాలను కూడా కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మ పేట మున్సిపల్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా సంఘాల మహిళలు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలతతో కలసి కమిషనర్ స్టాళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పిండి వంటలు ప్లాస్టిక్ నివారణ కోసం వివిధ పద్ధతులు, బట్ట సంచులు, అల్లికలు, మొదలైనవి మెప్మా సిబ్బంది స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, కౌన్సిలర్ సత్యం, డి. సతీష్ కుమార్, కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, ఉమా శంకర్‌గౌడ్, బుక్క మహేష్, గుంటికాడి చైతన్య, జ్యోతి కృష్ణారెడ్డి, సుంకసారి రమేష్, రహీం, కొట్ల ప్రశాంత్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ లక్ష్మారెడ్డి

## పుస్తకాలు సమాజానికి దిక్సూచి

### పాలమూరు విశ్వవిద్యాలయ వీసీ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 9 ప్రభాతవార్త:** పుస్తకాలు సమాజాభివృద్ధికి దిక్సూచిగా పనిచేయాలని పాలమూరు విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్స్‌లర్ జిఎన్ శ్రీనివాస్ అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవన్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన డా. శ్రీనివాస్ రచించిన ట్రైన్ (ట్రాన్స్‌ఫర్మ్ ట్రయింఫ్ స్పోర్ట్స్) న్యూట్రిషన్ వెయిట్ మానేజ్మెంట్ అనే రెండు పుస్తకాలను వీసీ శ్రీనివాస్ రిజిస్ట్రార్ పూసరమేష్ బాబు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రపంచం వేగంగా మారుతోతున్న ఈ కాలంలో, నాణ్యమైన పుస్తకాలు సమగ్ర విజ్ఞానాన్ని అందిస్తూ విద్యా, పరిశోధనా రంగాల్లో మార్గదర్శకులుగా నిలుస్తున్నాయని, ఇది మన విశ్వవిద్యాలయానికి మాత్రమే కాదు, సమాజానికి మేలు చేసే ఓ గొప్ప సాధనంగా మారుతుందని, ఈ రెండు పుస్తకాలు బిపెడ్, ఎంపెడ్ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా చంద్రకిరణ్, పరీక్షల నియంత్రణ అధికారి డా ప్రవీణ, ప్రిన్సిపాల్స్ డా కరుణాకర్ రెడ్డి, డా. రవికాంత్, ప్రొఫెసర్ సత్యభాస్కర్ రెడ్డి, అధ్యాపకులు డా.భూమయ్య, డా. శ్రీధర్ రెడ్డి, డా. అర్జున్ కుమార్, డా.జ్ఞానేశ్వర్, డా.వెంకటేష్, రంగప్ప, డా. శివ కుమార్, శారద, మన్యం పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విసి, రిజిస్ట్రార్, అధ్యాపకులు

## బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను బలోపేతం చేయాలి

**గద్వాల టౌన్, జూలై 9, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను బలోపేతం చేయాలని బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఉద్యోగస్తులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ రంగాల ఐక్య సంఘటనలో ప్రధాన డిమాండ్లను ఈ ఒక్కరోజు సమ్మె ద్వారా ప్రస్తావించబడుతుందన్నారు. బ్యాంకు గ్రామీణ బ్యాంకు ఇన్సూరెన్స్ రంగా ప్రైవేటీకరణ వంటి ఆలోచనలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలనీ, ఇన్సూరెన్స్ వ్యాపారంలో వంద శాతం ఎఫ్డిఐ లను తీసుకువచ్చే ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసిందనీ, వాటిని వెంటనే విరమించుకోవాలనీ వారు డిమాండ్ చేశారు. టెంపరరీ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, నేషనల్ పెన్షన్ స్కీం రద్దు చేసి అందరికీ 1995 పెన్షన్ స్కీం వర్తింపజేయాలన్నారు. ఖాతాదారుల సేవల మీద చార్జీలు తగ్గించాలని, ఇన్సూరెన్స్ పాలసీల మీద జీఎస్టీని రద్దుచేసి పాలసీదారులకు మేలు చేయాలని రంగారావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి ఆధ్వర్యంలో ఐసిఇయు ప్రెసిడెంట్ డి సూరజ్, వైస్ ప్రెసిడెంట్ శివశంకర్, రాఘవేంద్ర, మల్లికార్జున్, రంగయ్య, ప్రవీణ్ కుమార్, చైతన్య, నర్సింగ్, మనీష్, సుదర్శన్ శెట్టి, శైలేష్, పద్మ లు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న గద్వాల బ్రాంచ్ ఎల్ఐసి ఉద్యోగులు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు దేవుడిచ్చిన వరం

**అమరచింత జూలై 9, ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యం కాపాడుట కోసం రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు దేవుడు ఇచ్చిన వరమని అమరచింత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎస్ఎం. అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, తౌఫిక్ అన్నారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను హారులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, ప్రకాశం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్యాం కుమార్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు విష్ణు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాకేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## సహకార సంఘాన్ని బలోపేతం చేద్దాం

### సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**కోయిలకొండ, జూలై 9 ప్రభాతవార్త :** మండలంలోని గార్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని బలోపేతం చేద్దామని మండల సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గార్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌పై సంఘం సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహబూబ్‌గర్ జిల్లాలో ఏడు ప్రాథమిక సహకార సంఘాలు ఎఫ్‌టిఓకి ఎంపిక అయ్యాయన్నారు. అందులో మన గార్లపాడు సహకార సంఘం సైతం ఎంపిక కావడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎప్డిఓలో సభ్యులుగా చేరేందుకు భూమి ఉన్న ప్రతి రైతు రూపాయలు రూ.2000 చెల్లించి వాటాదనం పొందగలరని ఆయన సూచించారు. జిల్లా సహకార శాఖ అధికారి శంకరాచారి మాట్లాడుతూ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గురించి రైతులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి వీరభద్రయ్య, సూపర్డెంట్ భాషన్న, మానిటరింగ్ అధికారులు, సింగిల్ విండో సీఈఓ శ్రీరామ్, మండల వ్యవసాయ శాఖ అధికారి యామారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్స్ ఆశన్న గౌడ్, శేఖర్ రెడ్డి, గొల్ల వెంకటయ్య, గోపాల్ నాయక్, కార్యాలయ సిబ్బంది భాస్కర్, మంగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి వాసులకు ప్రతిభా పురస్కారాలు

**వనపర్తి, జూలై 9 ప్రభాతవార్త :** వనపర్తికి చెందిన ప్రముఖ నవల రచయిత్రి పాల్కంపల్లి శాంతాదేవి, శిల్పి సాహితీవేత్త వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్‌లకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారాలు ప్రకటించడం పట్ల సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవల రచయిత్రిగా గత ఆరు దశాబ్దాలకు పైగా శాంతాదేవి పాఠకులను ఆకట్టుకునే రచనలు చేశారని, శిల్పిగా నాలుగు దశాబ్దాలకు పైగా బైరోజు చంద్ర శేఖర్ వందలాది దేవతా విగ్రహాలను రాష్ట్రంలోని పలు దేవాలయాలకు మలిచారని పేర్కొన్నారు. వీరికి పురస్కారాలు ప్రకటించడం అభినందనీయమని సాహితీ వేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి, కందూరు నారాయణ రెడ్డి, జనజ్వాల, సూర చంద్ర శేఖర్, గోపినాథ్, గంధం నాగరాజు, డా. శ్యాం సుందర్, బండారు శ్రీనివాస్, దేశి రాములు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మకూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

**ఆత్మకూర్, జూలై9, ప్రభాతవార్త:** మున్సిపల్‌కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం నుండి కార్మిక సంఘాల నాయకత్వంలో వందలాదిమంది కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని గాంధీచౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా కార్మికులను దేశించి ఏఐటియుసి, సిఐటియు, పియుసిఐ తదితర కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో 29 లేబర్ కోర్లను రద్దు చేస్తూ కేవలం నాలుగు లేబర్ కోర్లను ఏర్పాటు చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు వ్యవసాయ భూములను కార్పొరేట్ రంగాలకు దారా దత్తం చేసేందుకుగాను కేంద్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని అందులో భాగంగానే కనీస సౌకర్యాలు కల్పించడంలో కూడా ఘోరంగా విఫలమైన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు 8గంటల పనిదినాల నుండి 10 గంటలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాల చేస్తున్న ఆందోళన కార్యక్రమాలను గుర్తించి నాలుగు లేబర్ కోర్ల రద్దు చేయడమే కాకుండా అసంఘటితరంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కార్మిక హక్కులను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు అనంతరం ఆత్మకూర్ తాసిల్దార్ చాంద్ భాషా కు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు మహమూద్ ఎస్ రాజు ప్రసాద్ రాబర్ట్ ఇస్మాయిల్ తదితరులతోపాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న కార్మిక సంఘాలు

## మల్దకల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**మల్దకల్ జూన్ 9, ప్రభాతవార్త:** బుధవారం మల్దకల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్‌ను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీగారు స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాఫ్‌కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహి స్తున్నారో పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ నుండి రోజు ఎన్నిబ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్నిబిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశం చారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 247 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై, మాదాకా ద్రావయాలు పై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై నందికర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్ఐ తో మాట్లాడుతున్న ఎస్పీ

## విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటాలు : ఏబీవీపీ

**ఆత్మకూర్ జూలై 9, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ విద్యార్థి సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తున్నామని ఏబీవీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు పూర్వ కార్యకర్త జగదీష్ వెల్లడించారు బుధవారం రోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన వహించారు అనంతరం ప్రభుత్వ కళాశాల ఆవరణలో వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలవేసి ఏబీవీపీ జెండాను ఎగరవేశారు గడచిన 77 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు కోసం ఉద్యమించిన ఘనత ఏబీవీపీకే దక్కుతుందని ఆయన అన్నారు స్వాతంత్రం రాకముందు వారి చేతిలో జాతీయ నాయకులు ప్రాణాలు అర్పించగా స్వాతంత్రం సిద్ధించిన తర్వాత సైతం అతివాదుల చేతుల్లో 44 మంది ఏబీవీపీ కార్యకర్తలు బలైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని విద్యారంగ సమస్యల పరిష్కారంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటుగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పూర్వ కార్యకర్త జగదీష్

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

### ముడా, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మల్లు నరసింహారెడ్డి , 39 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 9 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన 39 మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీని వాస్ రెడ్డి విద్య, వైద్యంపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా, మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ఉన్నారన్నారు. మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో ఫస్ట్ స్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్య, వైద్యం రెండు కూడా నిర్లక్ష్యానికి గురైనవని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్టీయుసి రాములు యాదవ్, సిజె బెనహార్, అవేజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, ఎల్లంగారి భరత్ కుమార్, ఏర్పుల నాగరాజు, మోయిజ్, అబ్దుల్ హక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రాషెద్ ఖాన్, జాజి మొగ్గ నర్సింహులు, ఖాజా పాషా, చిన్న తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న లక్ష్మణ్ యాదవ్, మల్లు నరసింహారెడ్డి

## నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం

కళాశాల నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెరగాలని, నిర్మిత గడువు లోపు కళాశాల భవన నిర్మాణం పూర్తి కావాలని ఆమె ఆదేశించారు. భూనీడు జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అప్పుడే ప్రారంభం కావడంతో విద్యార్థుల వద్దకు వెళ్లిన కలెక్టర్ భోజనం నాణ్యతగా ఉందా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారంలో ఎన్నిసార్లు గుడ్లు ఇస్తున్నారని ఆరా తీశారు. పాఠశాలలో గతేడాది ఉత్తీర్ణత శాతం కంటే ఈ సారి మెరుగు పరచాలని హెచ్ఎంకు సూచించారు. పాఠశాలలో ఈ సారి విద్యార్థుల సంఖ్య ఎంత పెరిగిందని ప్రశ్నించగా గతేడాది 426 మంది విద్యార్థులు ఉండగా ఈ సారి 438 మంది విద్యార్థులు ఉన్నారని హెచ్ఎం కలెక్టర్ కు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కొత్తపల్లి, గుండుమాల్ తహసీల్దార్లు జయ రాములు, భాస్కర స్వామి, గుండుమల్ ప్రత్యేక అధికారి రెహమాన్, పీఆర్‌డీఈ విలోక్, ఆయా మండలాల ఎంపీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లురవిని కలిసిన నాయకులు

**పెబ్బేరు, జూలై 9 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణానికి ఉదయం నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డా. మల్లు రవి గద్వాల్ పర్యటనలో భాగంగా బుధవారం పెబ్బేరు బైపాస్‌లో ఎంపీ మల్లు రవిని పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, పురురమణ, భాను ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతే రాములు, ఆంజనేయులు, యుగంధర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, రణధీర్ రెడ్డి, తాటికొండ కృష్ణ, నరసింహనాయుడు, శివసాయి, కె.రాముడు, వినయ్, రాములు, మహాదేవుడు, వడ్డేఅంజిభాను, గ్రామ అధ్యక్షులు మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సౌరభ సభ్యులకు సర్టిఫికెట్ల వితరణ

**మహబూబ్‌గర్ జూలై , ప్రభాతవార్త :** విశ్వ మధ్వ మహా పరిషత్ సంస్థ శ్రీశ్రీశ్రీ 1008 ఉత్తరాధి మఠం సత్యాత్మ తీర్థ స్వాముల వారిచే స్థాపించబడిన సౌరభ దాస సాహిత్య విద్యాలయ సభ్యులకు నేడు బుధవారం సర్టిఫికెట్ల వితరణ ఉంటుందని సౌరభ దాస సాహిత్య విద్యాలయ నిర్వాహకులు ప్రమోద్ ఆచార్య, పాలమూరు దాస సాహిత్య సంచాలకులు శశిరేఖలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాలయ పరీక్షలలో అర్హత సాధించిన సభ్యులకు అర్హత పత్రాలను పాలమూరు లోని సత్యప్రమోద గిరిపై వెలసిన ఉత్తరాధి మఠం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావునా సభ్యులు అందరూ మధ్యాన్నం 2 గంటల వరకు హాజరు కావాలని వారు కోరారు.

## బి ఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి

**ఖిల్లాగణపురం, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని షాపూర్ ఊరంచుతాండపు చెందిన టిఆర్ఎస్ నాయకుడు బద్యా నాయక్ అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బుధవారం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి మధ్యాహ్నం పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు అధైర్యపడవందని ఆరోగ్యంగా ఉండాలని అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. మంత్రి వెంబడి డిప్యూటీ సర్పంచ్ ఉన్నారు.

## ఎంపికి స్వాగతం పలికిన సరితమ్మ

**గద్వాల, జూలై 9, ప్రభాతవార్త:** దిశ సమావేశానికి హాజరైన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ తన వర్గీయులతో కలిసి ఘన స్వాగతం పలికారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి మీటింగ్ హాల్లో జిల్లా అభివృద్ధి సమన్వయ , పర్యవేక్షణ కమీటీ ఏర్పాటు చేసిన దిశ సమావేశానికి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి ముఖ్యదితులుగా హాజరు కాగా సరితమ్మతో పాటు గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజిపేట శంకర్, భీమ్ సేన్ రావు, సీనియర్ సిటిజన్ రామ్మోహన్ రావు, పులిపాటి వెంకటేష్, ఆనంద్ గౌడ్ తదితరులు కలిసి శాలువా కప్పి స్వాగతం పలికారు.

## విధులకు ఆటంకం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**గద్వాల టౌన్, జూలై 9, ప్రభాతవార్త:** విచారణకు వెళ్లిన రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి అజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా మంగళవారం గద్వాల తహసీల్దార్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పరుమాల శివారులో గల పొలం సర్వే కోసం విచారణకు వెళ్లిన ఆర్ఐ రామకృష్ణను, సిబ్బందిని కొందరు వ్యక్తులు అడ్డుకొని, అసభ్యపదాజాలంతో తిడుతూ విధులకు ఆటంకం కలిగించారని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని, రెవెన్యూ అధికారులకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, ఆర్ఐ, అధికారులు పాల్గొన్నారు.

## కోస్గి పట్టణ సమగ్రాభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

మొదటి పేజీ తరువాయి భాగం..

రెట్టింపు జనాభా కు అనుగుణంగా చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈఈ తెలిపారు. రూ.10.50 కోట్లతో కోస్గి పట్టణ డంపింగ్ యార్డ్ కు సీసీ రోడ్ల నిర్మాణ పనులు, ప్రహరీ నిర్మాణ పనులు ఇంతవరకు వచ్చాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో జంక్షన్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ఆమె సూచించారు. వాటితో పాటు రూ.37 కోట్ల తో చేపట్టే అప్రోచ్ రోడ్లు, మేజర్ లింక్ రోడ్స్, సీసీ, డ్రైనేజీల నిర్మాణాల గురించి కూడా కలెక్టర్ అధికారులతో చర్చించి టెండర్లు పూర్తయిన పనులను త్వరితగతిన ప్రారంభింప చేయాలని, ఇదివరకే కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇంజనీర్ జ్ఞానేశ్వర్, ఎంపీడీవో శ్రీధర్, మేనేజర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెది ప్రతిపక్షాల గొంతునొక్కే ధోరణి

### -విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు

**భూత్పూర్, జూలై9, ప్రభాతవార్త:** పదేండ్లు అధికారంలో ఉండి తెలంగాణ ప్రజల్లో తెలంగాణ కాంక్షను రేకెత్తించిన బీఆర్ఎస్ నేతల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తమ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సహింపరానిదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం మధ్యాహ్నం భూత్పూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పార్టీ సీనియర్ నాయకులు మనెమోని సత్యనారాయణ, సత్తూర్ నారాయణగౌడ్, టి మురళీధర్‌గౌడ్, రాచూరి చంద్రమౌళి, తూము శ్రీనివాస్‌రెడ్డి, మొహ్మద్ సాధిక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రతయ్నం చేస్తోందని విమర్శించారు. యథారాజ.. తథా ప్రజా అన్నట్లు పైస్థాయి సీఎం మొదలు కిందిస్థాయి ఎమ్మెల్యే నోటి దురుసుతో మాట్లాడడం విడ్డూరమని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టారని, అధికారం చేపట్టాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి హామీలను పక్కన పెట్టి కొత్తగా జనాకర్షణ పథకాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. బాధ్యతాయుత ప్రతిపక్షంలో ఉంటూ ప్రజాసమస్యలు, ఇచ్చిన హామీల గురించి గళమెత్తితే ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తొమ్మిది మార్లు ఎమ్మెల్యేగా, మూడు మార్లు మంత్రిగా పని చేసిన తమ సీనియర్ నేత తన్నీరు హరీశ్‌రావు వర్షాకాలం ఆరంభమైంది.. వర్షాల వల్ల నీరు వృథాగా వెళ్తోందని, ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నింపాలని సూచనలిస్తే, జీర్ణించుకోలేని కాంగ్రెస్ ఎమ్మెల్యే జీఎంఆర్ తన నోటికొచ్చినట్లు హరీశ్‌రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారని, ఇందుకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తమ పార్టీ సీనియర్ నేత హరీశ్ రావుపై జీఎంఆర్ విరుచుపడడం తగదని హితవు మాత్రమే చెప్పారని, ఇందుకు ప్రతిస్పందనగా దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ తీవ్రస్థాయిలో తమ మాజీ ఎమ్మెల్యే ఆలపై పరుషపద జాలంతో మాట్లాడారని, ఇది ఓ ఎమ్మెల్యే స్థాయికి తగదని అన్నారు. తమ మాజీ ఎమ్మెల్యే గత18నెలలుగా ఏనాడు నోరువిప్పలేదని, హరీశ్‌రావుపై కామెంట్స్ చేసినందున స్పందించారని పేర్కొన్నారు. ఇకనైన కాంగ్రెస్ ఎమ్మెల్యే, మంత్రులు ప్రతిపక్షాలపై మాటల దాడులు, దూషణల్ని విస్మరించి అభివృద్ధిపై దృష్టిని సారిస్తే మంచిదని హితవు చెప్పారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన తులం బంగారం, మహిళల ఫించన్లు, వృద్ధాప్య, వితంతు ఫించన్లు అందని ద్రాక్షలా మారాయని ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు మేకల సత్యనారాయణ, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూషసాయిలు, ఆకుల వెంకటయ్య, మాజీ వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్, గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం రాములు, సత్తూర్ సురేష్‌గౌడ్, ఎండి ఫసియొద్దిన్, షాకీర్, మొహ్మద్ ఆహ్మద్, రమేష్‌చందర్, మాజీ సర్పంచులు బాల్‌రెడ్డి, అంజనేయులు నాయక్, పులగుర్ల మల్లేష్, మాల విఠల్‌దాస్ వెంకటేష్, సత్తూర్ అశోక్‌గౌడ్, గడ్డంయాదయ్య, భీమస్వామి, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, సత్తూర్ వెంకటేష్, ఆకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆల సంస్కారహీనంగా మాట్లాడడం తగదు

### - మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పట్టణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు లిక్కి నవీన్‌గౌడ్,కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**భూత్పూర్, జూలై 9, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అధికారం కోల్పోయినందున మతిభ్రమించి మాట్లాడుతున్నాడని, సంస్కారాన్ని విస్మరించి మాట్లాడడం మానుకోవాలని భూత్పూర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు మాజీ ఎమ్మెల్యే ఆలపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. మాజీ ఎమ్మెల్యే ఆల ప్రస్తుత దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహిం చారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తమ ఎమ్మెల్యే జీఎంఆర్‌పై మీడియా సమావేశంలో రెచ్చి పోయి మాట్లాడా డని, ప్రజలమనిషి అయిన తమఎమ్మెల్యే జీఎంఆర్‌ను గప్లత్‌తో కొద్ది పాటిఓట్ల తేడాతో ఎమ్మెల్యేఅయ్యాడని, అసభ్య పదజాలంతో ఎమ్మెల్యేను దూషించడం మాజీ ఎమ్మెల్యే అహంకారానికి నిదర్శనమని, మాజీ ఎమ్మెల్యే ఆల సంస్కారహీనుడుగా మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు.

**బహిరంగ చర్చకు సిద్ధమా? : పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ సవాల్**

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గత పదేండ్ల కాలంలో చేసిన అబి వృద్ధి ఏంటో, పద్దెనిమిది నెలల కాలంలో తమ ఎమ్మెల్యే జీఎంఆర్ చేసిన అభివృద్ధి ఏంటోచర్చించేందుకు భూత్పూర్ చౌరస్తాలో చర్చకు సిద్దమా.. అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఆలకు సవాల్ విసిరారు. గత పదేండ్ల కాలంలో ప్రజాసంక్షేమాన్ని పక్కన పెట్టి సొంత సంక్షేమాన్ని చూసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల ప్రజల మనిషి అయిన తమ ఎమ్మెల్యే జీఎంఆర్‌ను విమర్శించడం అతని విజ్ఞతకే వదిలే స్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును రైతుల ప్రయాజనాల కంటే తన సొంత ప్రయోజనాలకే ఎక్కువ వాడుకు న్నాడని, కాంట్రాక్టులు చేస్తూ కమిషన్ కోసం కష్ట పడ్డాడని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే ఆల తన హయాంలో ఇరిగేషన్‌ను ఇన్‌కం సోర్సు గా మార్చుకుని హైదరాబాద్ మాదాపూర్ వంద కోట్ల ఆస్తుల్ని కూడగట్టుకు న్నాడని ఆరోపించారు. తమ ఎమ్మెల్యే జీఎంఆర్‌ను కల్లుతాగిన కోతి అని సంభోదించడం పదేండ్లు ఎమ్మెల్యే పదవిని ఒరగబెట్టిన ఆల సంస్కారహీనతను బహిర్గతం చేస్తోందన్నారు. కల్లును, కల్లుగీత కార్మికుల మనోభావాలు దెబ్బతినే విధంగా హేలన చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల గౌడ సంఘాలు, కల్లుగీత కార్మికులకు భేషరతుగా క్షమాపన చెప్పాలని నవీన్‌గౌడ్ డిమాండ్ చేశారు.

**ఆల చౌకబారు మాటలకు స్వస్తి చెప్పాలి:**

**-భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ధ్వజం**

తమ ఎమ్మెల్యే జీఎంఆర్‌ను మాజీ ఎమ్మెల్యే ఆల చౌకబారు మాటలు వాడడం ఆయన అహంకార తత్వాన్ని తెలుపుతోందని, పదేండ్లు అధికారంలో ఉండి మాజీ ఎమ్మెల్యే ఆల నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని కేసిరెడ్డి ఎద్దేవా చేశారు. పదేండ్లు ఎమ్మెల్యేగా ఉంటూ ఆల మాట్లాడే తీరును ప్రజలు హర్షింపరన్నారు. ఆల తన భాషను, పరుష పదజాలాన్ని మార్చుకోవాలని హితవు చెప్పారు. తెలంగాణ తమ అధినేత్రి సోనియా పెట్టిన భిక్షేఅన్న సంగతిని ఆలగుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. తమ ఎమ్మెల్యే జీఎంఆర్ హుందాగా ఉంటూ ఎమ్మెల్యే పదవికి వన్నె తెస్తున్నారని పేర్కొన్నారు. గత పదేండ్లలో జరగని అభి వృద్ధిని తమ ప్రభుత్వం, తమ ఎమ్మెల్యే 18నెలల్లో చేసి చూపించారని పేర్కొన్నారు. ఇకనైన మాజీ ఎమ్మెల్యే ఆల ఇలాంటి చౌకబారు మాటలకు స్వస్తిచెప్పి తమ హయాంలో జరుగుతున్న అభివృద్ధినిచూసి నోరు తెరవాలని హితవు చెప్పారు. మీడియా సమావేశంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు ముడావత్ హరియా నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి మొల్గర నర్సింహులు, మండల యువజన కాంగ్రెస్ అధ్య క్షుడు రేకులపాటి భూపతిరెడ్డిలతో పాటు నాయకులు తమన్నగౌడ్, టీవీ రెడ్డి, రవీందర్‌రెడ్డి, కిట్టురెడ్డి, రాంరెడ్డి, సంజీవరెడ్డి, కొండన్న, పవన్, అఫ్రోస్, కిష్టయ్య, బాలవర్ధన్‌రెడ్డి, కొండ్యాల రాజేశ్వర్, సాయిరాం యాదవ్, మాసగౌడ్, దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి, శివరాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దామరగిద్ద మండల అభివృద్ధికి సహకరించాలి



మంత్రిని కలిసిన మండల నాయకులు

**దామరగిద్ద, జూలై9 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు దామరగిద్ద మండల అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలని మంత్రిని ఈసందర్భంగా కోరారు. మంత్రి కలిసిన వారిలో మండలఅధ్యక్షుడు బాల్‌రెడ్డి, వ్యవసాయమార్కెట్ కమిటీడైరెక్టర్ వెంకటప్ప, నాయకులు ఖాజామియా, ఆనంద్, మాణిక్యప్ప, రఘు, వెంకట్రామిరెడ్డి, రంజిత్, రాజు నాయక్ ఉన్నారు.

## అవధూత మఠంలో నేడు గురుపూర్ణిమ వేడుకలు

**నారాయణపేట ప్రతినిధి, జూలై9 ప్రభాతవార్త:** పట్టణంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో నేడు గురువారం గురు పూర్ణిమ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు మఠం కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు చింత జయప్రకాష్, రామకృష్ణ, కళ్యాణి, కార్యదర్శి బాల్‌చందర్ నాల్వార్ తెలిపారు. ఈసందర్భంగా విశేష గురుపూజతోపాటు ఉదయం రుద్రాభిషేకం, బిల్వార్చన, గురుపాదుక పూజ, మృత్యుంజయ గురు గాయత్రి మహాయజ్ఞం మధ్యాహ్నం 12 గం.లకు పల్లకి సేవా అనంతరం మహా మంగళ హారతి, అన్నప్రసాద వితరణ, భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు

## మద్దూర్‌లో జాతీయ విద్యార్థి దినోత్సవం

**మద్దూర్, జూలై 9 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో బుధవారం స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాలలో జాతీయ విద్యార్థి దినోత్సవం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వచ్చిన ఏబీవీపీ ముందుండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఏబీవీపీ నాయకులు సాయిలు, రాఘవేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిర మహిళా శక్తి సంబరాలు

**మద్దూర్, జూలై9 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఏపిఎం నారాయణ మహిళలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీలో అద్దె బస్సులు నడిపించుకోవడం, వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్ అలా ఎన్నో పనులు చేసుకోవడానికి ప్రభుత్వం సహకరించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు రైతు నమోదు ప్రక్రియ చేయించుకోవాలి

### ■జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్



రైతు నమోదు ప్రక్రియ చేస్తున్న దృశ్యం

**మద్దూర్, జూలై 9 ప్రభాతవార్త:** రైతు నమోదు ప్రక్రియను ప్రతి ఒక్క రైతు ఖచ్చితంగా వారి ఆధార్‌కార్డు తీసుకుని వచ్చి వ్యవసాయ కార్యాలయంలో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఏదైనా స్కీం వర్తిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ రైతులతో బుధవారం మద్దూర్ వ్యవసాయ కార్యాలయం దగ్గర ముఖాముఖిగా మాట్లాడారు. ప్రధానమంత్రి కిసాన్ లబ్ధి పొందాలంటే ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు కోస్గి డివిజన్లో 44 వేల 56 మంది రైతులు ఉండగా సుమారు 24 రైతులు రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. మిగిలిన రైతులందరూ ఖచ్చితంగా చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రామకృష్ణ, ఏఈఓలు వినోద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమరంలో బిజెపి సత్తా చాటాలి

### ■బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యనాయక్

**వంగూరు, జూలై 9 ప్రభాతవార్త:** రానున్న స్థానిక సమరంలో బీజేపి సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ పేర్కొన్నారు. బుధవారం వంగూరు 11 సంవత్సరాల బిజెపి పాలనలో జరిగిన అభివృద్ధిపై వంగూరు మండలం ఎల్లమ్మ రంగాపూరు గ్రామంలో రచ్చ బండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్, బిజెపి మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరి జానకిలు హాజరై ప్రసంగించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిపార్టీ బలపరిచిన అభ్యర్థులు అన్ని గ్రామాలలో విజయకేతనం ఎగురవేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పనులను అన్ని గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించాలని వారు సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చినా హామీలు నెరవేర్చకుండా మాట తప్పుతున్న కాంగ్రెస్‌ను ప్రశ్నించాలని, స్థానిక ఎమ్మెల్యేకు ఇసుక మాఫియా మీద ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి మీద లేదని, స్థానిక ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఓట్ల కోసం ఇందిరమ్మ ఇండ్ల డ్రామాచేస్తున్నారన్నారు. ఓట్లకోసమే రైతు భరోసా విడుదల చేశారని, రైతుల మీద ప్రేమ ఉంటే రెండు సార్లు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులుఆనంద్‌రెడ్డి, నాయకులు బీమయ్య, నగేష్‌గౌడ్, లక్ష్మయ్య, మల్లేష్ పర్వతాలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్నబీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యనాయక్

## మానవాళి మనుగడకు మొక్కే జీవనాధారం

### ■ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచాలి ■ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**వంగూరు, జూలై 9 ప్రభాతవార్త:** మొక్కలను పెంచడం వలన మానవ ప్రాణవాయువు అయినా ఆక్సిజన్‌ను అందిస్తూ మానవాళి మొనగాడకు జీవనాధారమవుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం వంగూరు మండలం కోనేటిపురం గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం 2025 కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈజీఎస్ కూలీలతో కలిసి మొక్కలను ఎమ్మెల్యే వంశీకృష్ణ నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈఏడాది అటవీశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 18కోట్ల మొక్కలను నాటాలన్న బృహత్తర కార్యక్ర మాన్ని తీసుకొని ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. మనం చెట్లను కాపాడితే చెట్లు మనకు ప్రాణవయువు అందించి కాపాడు తాయని ఆయన గుర్తు చేశారు. ఆడబిడ్డలు ఇంట్లో పిల్లల ను పెంచుతున్నట్టుగానే ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కల ను నాటాలని, ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడు తుందని అన్నారు. అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనేపిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలని, అలా చేస్తే తెలంగాణ రాష్ట్రం మొత్తం హరితవనంగా మారు తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఈ బృహత్తరమైన కార్యక్రమంలో ప్రతి పౌరులు పాలుపంచుకొని మొక్కలను నాటి పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెల కొందని గ్రామాలలో మొక్కలనుపెంచితే వనాలుగా మారి ఆక్సిజన్ కొరత లేకుండా ఉంటుందని దాంతో వాతావరణంలో జరిగే మార్పులను అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి, ఎంపీడీవో బ్రహ్మాచారి, ఇంచార్జి ఎంపీఓ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, జిల్లా నాయకులు వెంకట్‌యాదవ్, మాజీ సర్పంచ్ రంగారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు జనార్ధన్, విష్ణు, జంగయ్యలతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు మహిళలు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

### మొదటి పోస్టింగ్‌లో నిర్వహించిన విధులు జీవితాంతం గుర్తుండే విధంగా ఉండాలి : వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైలను అభినందిస్తున్న ఎస్పీ

**వనపర్తి, జూలై 9 ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తూ నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకొని ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు బుధవారం రోజు వనపర్తి జిల్లా వరిధిలోని శిక్షణ ఎస్సైలుగా శిక్షణ పొంది మొదటి సారి పోలీస్‌స్టేషన్‌కు ఎస్సైలుగా బాధ్యతలు తీసుకున్న ఆరుగురు ఎస్సైలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మొదటిసారి పోలీ స్టేషన్ కు వెళ్లి ఎస్సైలుగా పదవి బాధ్యతలు చేపట్టినందున ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. మొదటి పోస్టింగ్ జీవితంలో ఎవ్వరు కూడా ఎప్పుడూ దీనిని మరువలేరు, ఎక్కడికి వెళ్లినా మొదటి పోస్టింగ్ లో నిర్వహించిన విధులు జీవితాంతం గుర్తుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అంకిత భావం నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే సంఘటన స్థలానికి వెళ్లాలని సూచించారు. డయల్ 100కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు వ్యాపారస్తులతో కలిసి వెంటనే రిపేర్ చేయించాలని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శిక్షణ ఎస్సైలు కె.హిమబిందు ఆత్మకూరు పోలీస్‌స్టేషన్. దివ్యారెడ్డి పెబ్బేర్ పోలీస్‌స్టేషన్ జె.నరేష్ ఖిల్లాఘనపూర్ పోలీస్‌స్టేషన్ ఎన్.వేణుగోపాల్, వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్ డి.శశిధర్, వనపర్తి టౌన్ పోలీస్‌స్టేషన్ కె.భాస్కర్, కొత్తకోట పోలీస్‌స్టేషన్ బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డీసీఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**వెల్దండ, జూలై9 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు నరేష్, కృష్ణలీలాల కుమారుడు రిత్విక్(3) సంవత్సరాలు బుధ వారం ఉదయం 10 గంటల సమయంలో ఇంటిదగ్గర ఆడుకుంటూడగా కనిపించకపోవడంతో తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు చుట్టుపక్కలఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాలుడి తండ్రినరేష్ వెల్దండ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెదురుపల్లి గ్రామానికి డిఎస్పి వెంకట్‌రెడ్డి, సీఐ.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ.కురుమూర్తి, సిబ్బందితో అక్కడికి చేరుకొని గ్రామం లోని ఇండ్లు గాలింపు చేసిన ఆచూకీ దొరకకపోవడంతో గ్రామంలోని ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ పొలాలలో వెతకగా సాయంత్రం 3 గంటల సమయంలో పోలీసులకు బాలుడుతారస పడడంతో బాలుడిని తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడు తల్లిదండ్రుల వద్దకు చేరడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలందరు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ చిన్నపిల్లల పట్ల అజాగ్రత్తగా ఉండకుండా కంటికి రెప్పలా ఎప్పుడు చూసుకుంటూ ఉండాలని అన్నారు.

## అందరికి పదోన్నతులు కల్పించాలి

**ఊట్కూర్, జూలై 9 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండలంలో తపస్ మెంబర్షిప్ అభియాన్‌ను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఊట్కూర్ మండల కేంద్రంతో పాటు మొగ్దుంపూర్, బిజ్వార్, పులిమామిడి, అవుసలోనిపల్లి, పెద్ద జట్రం గ్రామాలలో మెంబర్షిప్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తపస్ అలుపెరుగని పోరాటం చేస్తున్నదని కొనియాడారు, ప్రస్తుతం కూడా అందరికి ప్రమోషన్స్ కల్పించుటకు తపస్ కృషి చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 4 డిఎలు వెంటనే విడుదల చేసి పీఆర్సీని వెంటనే ప్రకటించాలనిడిమాండ్ చేశారు. జిల్లా నాయకులు మురళీధర్, రాములు, విజయలక్ష్మి, కిరణ్, మండల అధ్యక్షులు రామ చంద్రయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, గోపాల్, నాయకులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తెలంగాణ మహిళా శక్తి సంబరాలు

**ఉప్పునుంతల, జూలై 9 ప్రభాతవార్త :** నేటి నుంచి మండలంలో మండల మహిళా సమాఖ్య పరిధిలో ఉన్న గ్రామ సంఘాలలో తెలంగాణ మహిళాశక్తి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఐకెపి ఎపిఎం తిరుపతయ్య తెలిపారు. బుధవారం మండలంలో గ్రామ సంఘాలలో గత సంవత్సరం సాధించిన ర్యాంకు అప్పులు, శ్రీనిధి అప్పుల ద్వారా తీసుకొని వివిధ రంగాలలో ఉపాధి పొంది ఆదాయ మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచుకున్న సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. రాబోయే ఆర్థిక కాలం లోసామాజికంగా సభ్యులందరూఅభివృద్ధి చెందాలనిఈ సమావేశంలో ఏకగ్రీవంగాతీర్మానాలు చేశారు. మండలంలో అన్ని గ్రామాలలోగ్రామసంఘాల ప్రత్యేకసమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో గ్రామసంఘాల సభ్యులు, వివోఏలు, సీసీలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**ఉప్పునుంతల, జూలై9 ప్రభాతవార్త:** నేడు ఉప్పునుంతల, వెల్టూర్ సబ్ స్టేషన్ పరిధిలో సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఏఈ కొండలు తెలిపారు. 132 కెవి అచ్చంపేట సబ్ స్టేషన్‌లో సరి చేయుట కార్యక్రమం నిర్వహిస్తున్నందున నేడు గురువారం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 4 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ రెండు సబ్ స్టేషన్ పరిధిలోని రైతులు, ప్రజలు, విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని ఏఈ కొండలు కోరారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

**బిజినేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:** పాలెం గ్రామంలో శ్రీ సాయి రాజనారాయణ, లక్ష్మీనరసింహ, అగ్రోస్ ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయ అధికారి కమల్ కుమార్ బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్‌ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్సు నుపరిశీలించారు. ఎరువుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని, రైతుల వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు. రైతులు ఆధార్ కార్డు తీసుకున్న తర్వాతే ఎరువులు విక్రయించాలని, ప్రతి రైతుకుతప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ఆయన దుకాణ యజమానులకు స్పష్టంచేశారు. ఎలాంటి అక్రమాలు జరిగినాకఠినంగా చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మండల వ్యవసాయ విస్తరణ అధికారి మధు ఉన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, టీవీ వితరణ

**దేవరకద్ర, జూలై 9 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలోని భవిత సెంటర్ దివ్యాంగుల 15 మంది విద్యార్థులకు జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ఉచిత నోట్ బుక్స్, టీవీ వితరణ చేశారు. ఈ సందర్భంగా కోన రాజశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగుల పేద విద్యార్థులు చదువుకోవడానికి ముందుకు రావడం గొప్ప విషయమని, ఇలాంటి విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఇంకా మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని ఎంఈఓ బలరాం, భవిత సెంటర్ ఐఆర్పి టీచర్ అనురాధ తెలియజేశారు. విద్యార్థులకు ఉచిత బుక్స్ టీవీ వితరణ చేసిన కోనరాజశేఖర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్ నాగేంద్రమ్మ, ఎమ్మార్సీ సిబ్బంది చంద్రశేఖర్ గౌడ్, రాధికా, శారద పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**దేవరకద్ర, జూలై9 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం, పేరూరు బీసీ హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రుగ్మతలను బట్టి వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య వైద్యాధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, ఆరోగ్యం ముఖ్యమని ఆరోగ్యాధికారులు పేర్కొన్నారు. రక్తహీనత వలన జరిగే ఇబ్బందుల గురించి వివరించారు. విద్యార్థులు భోజనానికి ముందు చేతులు శుభ్రపరచుకోవాలన్నారు. పోషక పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, అప్పుడే చదువుపై ధ్యాసకలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. నవాజ్, రాజన్న, సత్తెమ్మ, పార్వతమ్మ, జడ్పీహెచ్ఎస్ పేరు హెచ్ఎం పద్మ, హెచ్‌డబ్ల్యు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

**వెల్దండ, జూలై 9 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ వెల్దండ శాఖ ఆధ్వర్యంలో 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏబీవీపీ పూర్వ నాయకులు నెంట తంబాలు ముఖ్య అతిథిగా పాల్గొని ఏబీవీపీ నాయకులతో కలిసిఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెంట తంబాలు మాట్లాడుతూ విద్యార్థి సమస్యలను పరిష్కరించడంలో అగ్ర భాగాన ఏబీవీపీ నిలిచిందని, సమస్యలపై పోరాడి సమస్యలను పరిష్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శ్రీకాంత్, హరీష్, నాగరాజు, శివ, చరణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, జూలై9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన డా. కొత్త చిన్న జంగిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో బుధవారం సాయంత్రం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సౌమ్యుడు, ఉదార స్వభావంగా మనసత్వం గల వ్యక్తి పేద ప్రజల కోసం తాహతహలాడేమహనీయుడనీఆయన లేనిలోటు ఎవరు తీర్చలేరని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ తాము కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**మానవపాడు, జూలై9 ప్రభాతవార్త:** నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రజా ప్రభుత్వ సంకల్పమని కాబట్టి ప్రజా సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు బెక్కెసుల శ్రీకాంత్ అన్నారు. బుధవారం పుల్లూరు గ్రామం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో నిరుపేద కుటుంబాలకుఇందిరమ్మ ఇండ్లుమంజూరు కావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అర్హులైన నిరుపేదలందరూ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనుంజయ రెడ్డి, నాయకులు రామాంజనేయులు, చాంద్ భాష, మహేష్, బోయ వెంకటేశ్వర్లు, మధు, గంగుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించండి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి

**మాగనూర్, జూలై 9 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. బుధవారం మాగనూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మెంబర్షిప్ క్యాంపెయిన్ చేశారు. ఉపాధ్యాయులకు మెరుగైన హెల్త్ స్కీం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవేంద్ర చారి, మండల ప్రధాన కార్యదర్శి నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమ్మెకు మద్దతుగా నిరసన కార్యక్రమాలు



నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

**నారాయణపేట ప్రతినిధి, జూలై9 ప్రభాతవార్త:** జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు పిలుపులో భాగంగా బుధవారం ఈ సమ్మెకు ఎన్సిసి ఓఇఇ జాతీయ నాయకత్వం సంపూర్ణ మద్దతునుఇచ్చిన సందర్భంగా దేశంలోనే అన్ని రాష్ట్రాలలో బుధవారం నారాయణపేట సర్కిల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సమ్మెకు మద్దతుగా టీజీపీఈ జేఏసీ ఆధ్వర్యంలో వర్క్ బాయ్ కాట్ చేసి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని జాక్ నాయకత్వం పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 12గం.లకు స్థానిక సర్కిల్ కార్యాలయం ముందు విద్యుత్ శాఖలో జెఏసి ఉద్యోగులు విద్యుత్ ప్రవేటి కిరణ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనకార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యుత్ సంస్థ ప్రవేటికరణ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించు కోవాలని జేఏసి నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డిఈబిఎల్ నర్సింహ రావు, జేఏసి నాయకులుమొగులప్ప, పోలెమోని గోవింద్ రాజు, గోవర్ధన్, జీ.రవీంద్రా చారీ, రఘు,, ఏఈ బాల్‌రాజు, మహేష్ గౌడ్, వెంకట్రామారెడ్డి, మహేష్ గౌడ్, విజయభాస్కర్, గోవింద్‌నాయక్ , వెంకటన్న, మైమూద్, మల్లికార్జున్, భీమ్‌రెడ్డి, జెంగిటి మల్లేష్, నాగేష్, రాఘవేందర్ శెట్టి పాల్గొన్నారు.

**ఊట్కూర్, జూలై 9 ప్రభాతవార్త :** ఊట్కూరు మండల కేంద్రంలో కార్మికుల నిరసన, సార్వత్రిక సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ కూలీలు, ఉట్కూరు మెయిన్ రోడ్డు నుండి ర్యాలీగా వచ్చి బస్టాండ్ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజు, నారాయణ, కాశప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, కథలప్ప, లక్ష్మి వెంకటేశ్వరమ్మ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

**గ్రామాల్లో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం:** జాతీయ సమ్మెకు మద్దతుగా ఒబ్లాపూర్, నిడుగుర్తి, పగిడిమరి, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, వ్యవసాయ కూలీలు ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ గ్రామాల రైతు నాయకులు గోవర్ధన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రాజు చిన్నమల్లప్ప, వెంకటప్ప, చిన్న హనుమంతు కావలి నరేష్, హరీష్, అరుణ్, భీమావు, అరుణ్, శంకర్, రాజశేఖర్, పాండు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

**వడ్డేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వడ్డేపల్లి మండలం శాంతినగర్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు ఈసభకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటస్వామి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికులకు నష్టం చేసిందని పెట్టుబడిదారుల అనుకూలంగా చట్టాలను మార్చారని అన్నారు. లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సలోమీ, ఆదిలక్ష్మి, లక్ష్మి, జోష్న, శాంతమ్మ, ఆశయూనియన్ నాయకులు అనసూయమ్మ, మమత, సుజాత, పద్మ, రేణుక, మున్సిపల్ యూనియన్ నాయకులు మధు, దావీదు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు దొడ్ల లక్ష్మన్న, మహేష్, రవి, ఉమాదేవి, హమాలి యూనియన్ నాయకులు వేణు, మధు, యుగంధర్‌తో పాటు వడ్డేపల్లి రాజోలి, మానవపాడు మండలాల నుండి వివిధ రంగాలకార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కెవిపిఎస్ నాయకులు మధు, దినకర్, బుచ్చన్న, రాజు పాల్గొని మద్దతు తెలిపారు. సంజీవరాజు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ టౌన్, జూలై9 ప్రభాతవార్త:** లేబర్ కోడు రద్దు కొరకు మక్తల్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ర్యాలీగా వచ్చి అనేక మంది కార్మికులు కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల, ప్రాజెక్ట్ నాయకురాలు డి.విజయలక్ష్మి, ఎం.జయమ్మ, లక్ష్మి, రామేశ్వరి, శ్రీలత, ఎన్. భాగ్యలక్ష్మి, రాధిక, ఆశా వర్కర్లు గోవిందమ్మ, అమీనా, యశోద, ఇందిరా, స్వప్న మున్సిపల్ యూనియన్ నాయకులు కర్రెం కృష్ణ, జాకీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**ధన్వాడ, జూలై 9 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ధన్వాడ మండల కేంద్రంలో సిఐటియు, టియుసిఐ, ఏఐటీయూసీ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం నుండి మెయిన్ బజార్ మీదుగా ర్యాలీ నిర్వహించి నారాయణపేట మరికల్ రహదారిపై ఆశ, అంగన్‌వాడి గ్రామపంచాయతీ, భవన నిర్మాణ, వ్యవసాయ కార్మికులు రైతులు రాస్తారోకో నిరసన తెలిపారు. అరగంట పాటు రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు జి.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల కర్షకుల వ్యతిరేక విధానాలు అవలంబించడంతో సార్వత్రిక సమ్మె అనివార్యమైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం అంటే కార్మికుల హక్కులను హరించిందన్నారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు పెరిగే ధరలకు అనుగుణంగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోతున్న



తరుణంలో కార్మికుల కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో టియుసిఐ. జి.సుజాత, సిఐటియు నాయకులు జి కృష్ణయ్య, ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్, రైతు సంఘం జిల్లా నాయకులు జి.కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై రాజు, రైతు సంఘం నాయకులు కథలప్ప ఈ ధర్నాలో పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, జూలై9 ప్రభాతవార్త:** నాలుగు లేబర్ కోట్లు రద్దుచేసి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు వద్ద కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. కార్యక్రమాన్ని టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్‌తో పలువురు తదితరులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోసం రద్దు చేయాలని అన్నారు. కనీస వేతనం 26 వేలు, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని అన్నారు. ఆశ అంగన్‌వాడి, మధ్యాహ్న భోజనం ఆటో వర్కర్స్, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెంచ నారాయణ, వెంకటయ్య, వెంకట్‌రాములు, రమేష్, నరేష్, నరసింహ, వెంకటయ్య తదితరులు ఉన్నారు.








## నా ఫోన్ ట్యాప్..

◆ అవమానించి, మానసిక క్షోభకు గురి చేశారు

◆ మహబూబ్‌నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి



మాట్లాడుతున్న మల్లు నరసింహారెడ్డి

**మహబూబ్‌నగర్, జూలై9 ప్రభాతవార్త:** తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని, దీనిపై సిట్‌కు ఫిర్యాదు చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి అన్నారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2018లో నా ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన దివంగత మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డితో ఫోన్‌లో సంభాషిస్తుంటే తన ఫోన్‌ను ట్యాపింగ్ చేసినట్లు తెలిపారు. తాను సామాన్య వ్యక్తి అయిన నాఫోన్‌ను ట్యాపింగ్ చేశారని చెప్పారు. అప్పట్లో అందరి సమక్షంలో మాజీ మంత్రి తనను అవమాన పరిచి మానసిక క్షోభకు గురిచేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాలు ఉండడం సహజమని, గత ప్రభుత్వం అవి మరిచి ఇతరులను ఇబ్బందులు పెట్టడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిని ప్రజలు తిరస్కరించాలని కోరారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌గౌడ్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్ పాల్గొన్నారు.

## సౌరభ సభ్యులకు సర్టిఫికెట్లు అందజేత



**మహబూబ్‌నగర్, జూలై9 ప్రభాతవార్త:** విశ్వ మధ్వ మహా పరిషత్ సంస్థ శ్రీశ్రీశ్రీ 1008 ఉత్తరాది మఠం సత్యాత్మ తీర్థ స్వాముల వారిచే స్థాపించబడిన సౌరభ దాస సాహిత్య విద్యాలయ సభ్యులకు బుధవారం స్థానిక ఉత్తరాధి మఠం సత్యప్రమోదం గిరిపై వెలసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విద్యాలయ నిర్వాహకులు ప్రమోదాచార్యులు, మఠం అధికారి ఆనందా చార్యులు, వ్యవస్థాపకులు ప్రశాంత్ ఆచార్యులు ప్రమాణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడి, గురువుల సేవలో తరించినప్పుడే మానవునికి సకల శుభాలు కలుగుతాయాన్నారు. గురువులు, దాసుల జీవిత సత్యాలు మానవుని సంసార సాగారాన్ని దాటిస్తా యాన్నారు. ఈ సౌరభ విద్యాలయంలో అనేక దేశ, విదేశాలలో ఉన్నవారు కూడా చేరుతున్నా రన్నా రు. కార్యక్రమంలో పాలమూరు సౌ రభ దాస సాహిత్య సంచాలకులు శశిరేఖ, సౌరభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పీయూ న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు

◆ పియు రిజిస్ట్రార్ రమేష్ బాబు వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 9 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో ప్రారంభించిన న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు దక్కింది. మూడు సంవత్సరాల ఎల్ఎల్ బి కోర్సులో 2025,26 విద్యా సంవత్సరంలో రెండు సెక్షన్‌లలో కలిపి 60 మంది విద్యార్థుల చొప్పున తీసుకోవచ్చునని అనుమతి ఇస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు ఉత్తర్వులు జారీ చేశారని రిజిస్ట్రార్ ప్రొ॥ పూసరమేష్ బాబు తెలిపారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరంలో ఎల్ఎల్ఎం కోర్సులో 20 సీట్లతో ఇంటలెక్చువల్ ప్రాపర్టీస్ ఆఫ్ లా కోర్సును ప్రారంభిస్తున్నామని రిజిస్ట్రార్ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయ కళాశాలకు బిసిఐ గుర్తింపు వచ్చినందుకు స్థానిక ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా సంఘాలు ఆర్థిక శక్తిగా ఎదగాలి

■ మహిళా శక్తి సంబరాల్లో ఏపిఎం జీవరత్నం



మహిళలతో మాటట్లాడుతున్న ఏపిఎం

**నవాబుపేట, జూలై9 ప్రభాతవార్త:** మహిళాసంఘాల సభ్యురాలు ఆర్థికంగా, ఎదగడమే వారి ఎదుగుదలకు అవకాశము ఉంటుందని మండల ఏపీఎం జీవరత్నం సిసి రామాంజనేయులు అన్నారు. మండల పరిధిలోని అమ్మాపూర్‌లో మహిళా సమైక్య సమావేశాన్ని ఏపిఎం జీవరత్నం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మహిళ శక్తి వారోత్సవాల్లో భాగంగా గత సంవత్సరం మహిళా సంఘాల పనితీరు సమీక్ష, ఈ సంవత్సరం గత సంవత్సర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సాధించబోయే ప్రగతిని మహిళా సంఘాలకు వివరించారు. అనంతరం ప్రతి ప్రభుత్వకార్యక్రమాల్లో మహిళా సంఘాలు పాల్గొనాలని సూచిం చారు. ఈ వారోత్సవాల్లో భాగంగా వృద్ధుల సంఘాలను, దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేయాలని మండల సమైక్య అధ్యక్షురాలు సూచించారు. అనంతరం అమ్మఆదర్శ పాఠశాలను తమ సొంత ఖర్చులతో మనమతులు చేయించినందుకు మాజీ వివోఏ ను పాఠశాల సిబ్బంది మహిళా సభ్యురాలు మంజులను శాలువాతో సన్మానం చేసి సత్కరించారు. కార్యక్రమంలో సీసీ రామాంజనేయులు, ఓబి జ్యోతి, వివోఏ నాగమణి, వివోలు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ ఎత్తిపోతల భూసేకరణ రైతులకు చెక్కుల పంపిణీ

■ ఆదర్శ రైతులను సన్మానించిన ఆర్డీవో



ఆదర్శ రైతులను సన్మానించిన దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, జూలై9 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ జరుగు తుందని ఆర్డీవో రామచంద్ర తెలిపారు. బుధవారం ఆర్‌డిఓ కార్యాలయంలో నారాయణపేట జిల్లా లోని నాలుగు మండలాలలో 21 గ్రామాలలో కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూసేకరణలో భాగంగా 562.02 ఎకరాల భూసేకరణ నిమిత్తం గ్రామసభ నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం రైతులతో చర్చించి భూసేకరణ చట్టం ప్రకారం రైతుల సమ్మతితో ఎకరాకు రూ.14 లక్షలు చొప్పున ఒప్పుకున్నందున ఎకరాలు 2.116 గురు రైతులు కడుమూరు సరస్వతి 4,55,000 కడుమూరు గోవిందు 4,39,936, వర్కూరు చంద్రయ్య 9,80,000, వర్క్ ఊరు రమేష్ 6,30,000, వర్కురు లక్ష్మి 1,75000, బొమ్మలు సూగన్న 5, 25,000 చెక్కులు ఇవ్వడం జరిగింది. రైతులు ముందుగా ఒప్పుకొని అందరికి ఆదర్శగా నిలవడం ద్వారా వారిని సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో మక్తల్ తహల్దార్ రమేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతో నేరాల నియంత్రణకు అడ్డుకట్ట

మొదటి పేజీ తరువాయి భాగం..

తిమ్మాజిపేట మండలాల్లో 29 వైర్లెస్ సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లుపోలీసు అధికారులు వివరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సురక్షిత జీవనానికి పోలీస్ శాఖ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని, ఈ సీసీ కెమెరాలు భద్రతను మరింత బలోపేతం చేస్తాయన్నారు. సమాజానికి భద్రత కల్పించడంతో పాటు నేర నివారణ, నేర పరిశోధనలో సీసీ కెమెరాల కీలక పాత్ర పోషిస్తున్నట్లు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు, దాతలు ముందుకు రావాలని, ప్రజల భద్రతకు ఇది ఒక నూతన అడుగు అని చెప్పారు. ప్రస్తుతం మహిళలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు మహిళల రక్షణకు ఒక శక్తి వంతమైన ఆయుధంగా పనిచేస్తాయన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక భద్రత మనందరి బాధ్యతని ఇదే స్ఫూర్తితో ముందుకు నడుస్తే సామాజిక భద్రత సంకల్పంనెరవేరుతుందని, భవిష్యత్తులో జరిగే అన్ని కార్యక్రమాలను ఇదే విధంగా ముందుండి వ్యాపా రులు, ప్రజలు నడిపించాలన్నారు. నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. నేరస్థులు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నారని తెలిస్తే నేరాలకు పాల్పడే అవకాశం తగ్గుతుంది అని చెప్పారు. ఒక్కోసీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని తెలిపారు. రూ. 6.50 లక్షలు అందించిన ఎన్ఆర్ఐ తిప్పిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు మాట్లా డుతూ ప్రజా ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ కీలకంగా పని చేస్తూ ముందుకు సాగుతుందనిఇందుకు ప్రజల సహకారంఎంతో అవసరం అన్నారు. సీసీటీవీల ఏర్పాటుకు తమ వంతుగా సహాయ సహకా రాలు అందిస్తామన్నారు. డి.స్పి బుర్రి శ్రీనివాస్ మాట్లాడుతూ నేరాలదర్యాప్తులో సీసీకెమెరాలు కీలకమైన సాక్ష్యాలను అందిస్తాయి అని, వీడియో ఫుటేజీ నేరాల క్రమాన్ని నేరస్థుల కదలికలను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన జగత్ చంద్రయ్య వీరశేఖర్, మంగనూరు లారీ అసోసియేషన్ సభ్యులను పోలీసులు సన్మానించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ సీఐ వై.అశోక్ రెడ్డి, ఎస్ఐలు శ్రీనివాస్, గోవర్ధన్, గురుస్వామి, హరి ప్రసాద్ రెడ్డి, నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాంరెడ్డి, వివేక్ రెడ్డి, శ్రీనివాస్ బహదూర్, రామ్ చందర్, మల్లయ్య గౌడ్, కొండన్న, స్థానిక నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గానికి మహర్దశ

మొదటి పేజీ తరువాయి భాగం..

క్యాంపు కార్యాలయంలోకేఎల్ఐ సిఈ, ఈఈలతో కాల్వల పనితీరు తదితరఅంశాలపై సమీక్షించినట్లు పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేస్తున్న మంత్రులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ్‌యాదవ్, పుస్తకాల రాహుల్, వివిధ మండలాల నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

కలెక్టర్ విజయేంద్రబోయి ఎమ్మార్వో కిషన్‌నాయక్‌ను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో కొత్త రెవెన్యూ చట్టం భూభారతిని అమల్లోకి తీసుకొచ్చిందని, దీన్ని రెవెన్యూఅధికారులు పకడ్బంధీగా అమలు చేసి, సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ విజయేంద్రబోయి సూచించారు. భూత్పూర్ మండలంలో భూభారతికి సంబంధించి నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మొత్తం 635 మంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిలో 310మందికి నోటీసులు అందజేశామని తహశిల్దార్ కిషన్‌నాయక్ కలెక్టర్ విజయేంద్రబోయికి వివరించారు. దరఖాస్తులలో మిస్సింగ్ సర్వే నెంబరు, సాదా బైనామా తదితర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్‌కు వివరించారు. దరఖాస్తులవిచారణ త్వరగా పూర్తి చేసి పరిష్కరించాలని కలెక్టర్ తహశిల్దార్‌ను ఆదేశించారు. సమావేశంలో తహశిల్దార్ కిషన్‌నాయక్, డిటీ గీత, ఆర్ఐలు వెంకటేష్, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ శిలాఫలకానికి క్షీరాభిషేకం

**కొల్లాపూర్, జూలై9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు2018 సంవత్సరంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టుల కోసం 25 లక్షలతో ప్రెస్ క్లబ్‌ను నిర్మించేందుకు శిలాఫలకం వేశారని నేటికీ ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు ప్రెస్ క్లబ్ నిర్మాణం జరగలేదని కొల్లాపూర్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కావాలని దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు మంగళవారం ప్రెస్ క్లబ్ శిలాఫలకానికి శిరాభిషేకం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గకన్వీనర్ జలకం మద్దిలేటి ఆధ్వర్యంలో జరిగిన రిలే దీక్ష కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుతాటికొండ కృష్ణ, జిల్లా అధ్యక్షులు రామచంద్రులు మాట్లాడుతూ కొల్లాపూర్ ఎమ్మెల్యే నుంచి మంత్రి స్థాయి పదవులు అనుభవించిన జూపల్లికృష్ణారావుహామీలు మాత్రమే ఇస్తున్నారని హామీలను ఆచరణలో అమలు చేయడం లేదని ఆరోపించారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యం 2018లో ప్రెస్‌క్లబ్ భవననిర్మాణం కోసం శిలాఫలకం వేసి చేతులు దులుపుకున్నట్లు వారు విమర్శించారు. అందుకే మంత్రి వేసిన శిలాఫలకం గురించి ఆయ నకు గుర్తుతెచ్చేందుకు నేడు క్షీరాభిషేకం చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యను పట్టించుకోని మంత్రి

■ మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ

**చిన్నంబావి, జూలై9 ప్రభాతవవార్త:** నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల కోసం 14 రోజులుగా పోరాడుతున్న జర్నలిస్టుల సమస్యను పరిష్కరించకుండా కళ్ళుండి, చెవులు ఉండి కబోదిలా వ్యవహరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు పై సమస్యను పరిష్కరించకపోవడంతో తను ప్రశ్నించడం తప్పా? అని మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ అన్నారు. బుధవారం మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు పెద్దమార్ గ్రామంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సోమేశ్వరి అని ఏక వచనంతో ఎలా విమర్శిస్తారని ప్రశ్నించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి విలేక రులకు చిన్నంబావిలో ప్లాట్లు ఇచ్చి టెండర్ ద్వారా కాంట్రాక్టర్ తిరుపతి సాగర్ దక్కించుకోవడం జరిగిందనీ, పాత్రికేయ మిత్రులు కాంట్రాక్టర్‌తో మాట్లాడుకుని తమకు క్వాలిటీగా ఇల్లు కట్టివ్వాలని కొంత ఖర్చయినా భరిస్తామని వాళ్లు మాట్లాడుకోవడం జరిగిందనీ, దీంతో కొందరు కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించారని అన్నాను తప్ప, మేము ఎక్కడ కూడా కాంట్రాక్టర్కు డబ్బులు ఇవ్వమని ఏ విలేకరికి కూడా చెప్పలేదనీ అన్నారు. చెప్పినట్లు నిరూపిస్తే మేము దేనికైనా సిద్ధం అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలో 195 సర్వే నంబర్‌లో మేకల కృష్ణ, చిన్నారెడ్డి ఉడుతల బజారు బక్కన్న దగ్గర భూమి కొనుగోలు చేయడం జరిగిందనీ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ కూడాఉన్నాయని అయినా కూడా వారి ఇండ్లను కూలగొట్టి వాళ్ల మీదనే అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలో ఎండోమెంట్ భూమిలో ఎన్ని అక్రమ భవనాలు అందులో మీ అనుచరులు ఎంతమంది ఉన్నారో అందరికీ తెలుసు అని ఏ ఒక్కరికి కూడా ఎలాంటి రిజిస్ట్రేషన్ గానీ ఆధారాలు గాని పర్మిషన్స్ గాని లేవు అయినా అటువంటి వారి మీద హైడ్రా ఉపయోగించి ఎందుకు కూల్చడం లేదు అని అన్నారు. అదేవిధంగా హనుమంతరావు అనే కాంగ్రెస్ పార్టీ నేత



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

కాంట్రాక్టర్ గా కొప్పునూరు గ్రామంలో ఎలాంటి కమ్యూనిటీ హాల్ నిర్మించకుండా ఐదు లక్షల రూపాయల బిల్లు ఏ విధంగా చేయిస్తారన్నారు. దినికి సంబంధించిన ఎంబీ నెంబర్ ఎ/75/2324 ఇవి సిడిపి నిధులు ఏవిధంగా ఎత్తుకుంటారనీ ప్రశ్నించారు. ఇంకా మండలంలో ఎన్ని జరుగుతున్నాయో ఇటువంటివి అని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దదగడ రైస్ మిల్లులో గత సంవత్సరం వడ్ల దొంగతనం మంత్రి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి నిరంజన్ తమ్ముని ప్రమేయం ఉందని ఎఫ్ఐఆర్ చేసి కూడా ఈరోజు వరకు దోషులను ఎందుకు అరెస్టు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు అదేవిధంగా లక్ష్మిపల్లి శ్రీధర్‌రెడ్డి హత్య జరిగింది 14 నెలలవుతున్న హంతకులను ఎందుకు పట్టుకోవడం లేదు అధికారం మీదే కదా హత్య జరిగిన రోజు ఆవక్కులు చవాక్కులు మాట్లాడారు కదా నిందితులు ఎవరు అనేది ఎందుకు తేల్చడం లేదు మేము ఇంకా బలంగా తయారవుతాము కానీ ఎలాంటి కేసులకు భయపడే ప్రసక్తి లేదు దీనికి తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ, ఉమ్మడి మండలాల వ్యవహారాల ఇన్చార్జి గోవింద్ శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల మాజీ అధ్యక్షుడు ఈదన్న యాదవ్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు మద్దిలేటి, జయగౌడు, రామన్ గౌడు, శివారెడ్డి, శరత్ కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కురుమయ్య టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ మరియమ్మ పూజ మహోత్సవం

**నారాయణపేట ప్రతినిధి, జూలై9 ప్రభాతవార్త:** మండలం పరిధిలోని వందర్ గుట్ట తండా గ్రామ పంచాయతీలో బుధవారం రోజు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు మారెమ్మ దేవాలయంలో మహా పూజను గ్రామస్తులు బంజారా సోదరులు పూజా మహోత్సవమును ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో తండా ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, పిల్లలు, తండా వాసులు జరుపుకోవడం జరిగింది.

## పేదోడి సొంతింటి కల నెరవేరిన వేళ

**మక్తల్ టౌన్, జూలై 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గుర్లపల్లి గ్రామంలో ముగ్గులు వేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కొత్త మాలే రూప, సురేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ శ్రావణి, గ్రామ పెద్దలు ఇంటి ముగ్గులు వేశారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

◆ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**దామరగిద్ద, జూలై 9 ప్రభాతవార్త:** వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ దామరగిద్ద పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీకి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరంఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏ విధంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించాలని సూచించారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల్లో డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్సై రాజు, పోలీసు సిబంది ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**దామరగిద్ద, జూలై 9 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలోని గడిముణ్కన్పల్లి లో నారాయణపేట శాసన సభ్యురాలు డా. చిట్టెం పర్ణికరెడ్డి బుధవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయకులు ఈదప్ప, శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకటప్ప, ఆనంద్, అంగన్వాడి టీచర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిఏలు విడుదల చేసి, పిఆర్‌సీని ప్రకటించాలి

టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య

**చిన్నంబావి, జూలై 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఎలు, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలనీ టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం చిన్నంబావి మండలంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలగొండ, అమ్మాయి పల్లి, దగడపల్లి, పెద్ద దగడ, పెద్దమారుర్ తదితర గ్రామాలలోని పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదుచేయించారు. సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం పాఠశాల పరిరక్షణ కోసం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని ఉపాధ్యాయ సర్దుబాటునుశాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని కోరారు. చిన్నంబావి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలను ఈ విద్యా సంవత్సరంలోనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోటిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు భోగరాజు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శివ శంకర్, ఉపాధ్యక్షులు . పవన్ కళ్యాణ్, కోశాధికారి డి.బాలరాజు, రాము, గోవింద్, రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గురుపూర్ణిమకు ముస్తాబైన అమృత సాయి మందిరం

**నారాయణపేట ప్రతినిధి, జూలై9 ప్రభాతవార్త:** నేడు గురుపూర్ణిమ సందర్భంగా శ్రీనివాస కాలనీ అమృత సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. మందిరం దీపాల కాంతులతో అలంకరించారు. రంగుల లైట్ లు వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రతి ఏడాదిలాగే ఇప్పుడు కూడా అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించబోతున్నట్లు ఆలయ అర్చకులు రాజ్ కుమార్ తెలిపారు. గురుపూర్ణిమ కార్యక్రమాలు ఉదయం గణపతి పూజ పంచామృతాభిషేకం, స్వామి వారికి లక్ష్మి గణపతి, జయాది హోమం, సాయి నాథునికి అభిషేకం ప్రత్యేక హారతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం సాయంత్ర హారతి పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.